క్లుప్తంగా

ఖోఖో జట్టుకు విద్యార్థుల ఎంపిక



వనపర్తి (పెబ్బేరు రూరల్): ఖిల్లాఘనపురం మండలంలోని క్రీడా ప్రాంగణంలో మంగళ వారం జరిగిన జిల్లా అండర్–14, అండర్–17 ఖోఖో పోటీల్లో పెబ్బేరు మండల కేంద్రంలోని మాంటిసోరి ప్లేవే స్కూల్ విద్యార్థులు ప్రణవ్ సాయిగౌడ్ అండర్–17కు, అక్షయకుమార్ అండర్–14కు, అమ్మాయిల విభాగంలో నందిని అండర్–17 లో ప్రతిభ కనపరిచి ఉమ్మడి మహబూబ్‌నగర్ ఖోఖో జట్టుకు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల హెచ్‌ఎం రాజేందర్‌గౌడ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

హైమాస్ట్ లైట్ల ప్రారంభం



వనపర్తి (వీపనగండ్ల): మండలంలోని సంపత్ రావుపల్లిలో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సతీమణి విజయమ్మ, సర్పంచ్ రామేశ్వర్‌రావుతో కలిసి ప్రారంభించారు. గ్రా మంలోని రామాంజనేయ ఆలయ నిర్మాణానికి దాతలు ఆర్థికసాయాన్ని అందించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రామన్‌గౌడ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, ఎద్దుల సురేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మాణిక్యంరెడ్డి, జయంతి పాల్గొన్నారు.

వ్యాధులు నియంత్రించాలి



మదనాపురం: మండల కేంద్రంలో ఆవులు, కుక్కలు, పందులకు వ్యాధులు సోకుతున్నాయని, వీటి ద్వారా గ్రామంలో ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మంగళవారం కాంగ్రెస్ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఆవుల రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఎంపీడీఓ నాగేంద్రకు వినతి పత్రం సమర్పించారు. ఈ వ్యాధులు పిల్లలకు సోకే ప్రమాదం ఉన్నందున తక్షణమే అధికారులు స్పందించి వాటికి చికిత్స అందించాలని కోరారు. కార్యక్రమంలో జగదీష్, సత్యశీలా రెడ్డి, రామకృష్ణ, మహేష్, రామచంద్రయ్య, కోటీష్ పాల్గొన్నారు.

హక్కుల కోసం పోరాటం



అమరచింత: మున్సిపల్ కార్మికుల హక్కుల కోసం రాజీ లేని పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ప్రతి సంవత్సరం ఏరియల్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రేమ్‌కుమార్, తిప్పన్న, హరికృష్ణ, జిలాని ఉన్నారు.

పదోన్నతులు కల్పించాలి



వనపర్తి టౌన్: టెట్‌తో సంబంధం లేకుండా ఎస్‌జీటీల నుంచి ఎస్‌ఏ, పీఎస్‌హెచ్‌ఎంలకు కామన్ సీనియార్టీ లిస్ట్ ప్రకారం పదోన్నతులు కల్పించాలని ఎస్‌జీటీ ఉపాధ్యాయులు జితేందర్, బక్కన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని డీఈఓ ఆఫీస్‌లో పదోన్నతులు కల్పించాలని ఎస్‌జీటీలు డీఈఓ నరహరికి వినతి పత్రం అందజేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

పాన్‌గల్: కేతేపల్లికి చెందిన పాలెంరాముడుకు మంజూరైన రూ.10 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును మంగళవారం సర్పంచ్ అనిత, ఎంపీటీసీ శ్యామల, సింగిల్ విండో డైరెక్టర్ జైపాల్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంకరమ్మ, బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు, శ్రీనివాస్‌రెడ్డి, హన్మంతురెడ్డి, మల్లేష్, శివ, మౌలాలి, వెంకటయ్య, కుర్మయ్య, రాంగోపాల్, బీరయ్య, పవన్‌చారి తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి



తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న డివిజన్ సాధన సమితి నాయకులు

ఆత్మకూర్: పూర్వ వైభవాన్ని కోల్పోయిన ఆత్మకూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరుతూ మంగళవారం రెండో రోజు ఆత్మకూర్‌లో డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక అంబేడ్కర్‌చౌక్‌లో నిరసన చేపట్టి బాబాసాహెబ్ విగ్రహానికి, అక్కడి నుంచి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని నిరసన అనంతరం తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందించారు. ఆత్మకూర్ రాజుల కాలంలో రాజధానిగా, తాలుకా కేంద్రంగా కొనసాగిందని, కానీ ప్రస్తుతం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తరలి పోవడంతో వైభవం కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు.

హామీ నిలబెట్టుకోవాలి

ఆరేళ్ల క్రితం అఖిలపక్షం జేఏసీ ఆధ్వర్యంలో ఆత్మకూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరుతూ 100 రోజులు దీక్షలు చేపట్టిన నేపథ్యంలో అప్పటి ఎంపీ జితేందర్‌రెడ్డితో పాటు మంత్రి హరీశ్ రావు సీఎం కేసీఆర్ చేత డివిజన్ ప్రకటన చేయిస్తామని, ఆత్మకూర్‌కు న్యాయం చేస్తామని ఎన్నికల ప్రచారసభలో హామీనిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో భాగంగా బుధవారం మక్తల్‌కు వస్తున్న మంత్రి హరీశ్‌రావు ఆత్మకూర్‌ను డివిజన్‌గా ప్రకటించాలని కోరారు.

దశల వారీగా ఉద్యమం

గతంలో వంద రోజుల పాటు నిర్వహించిన దీక్షలు మంత్రి హామీ అనంతరం రెవెన్యూ డివిజన్ విషయం మరుగున పడింది. ప్రస్తుతం దశల వారీగా డివిజన్ ఉద్యమం ఉధృతంగా చేపట్టేందుకు సాధన సమితి నాయకులు ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు. డివిజన్ ప్రకటన వెలువడే వరకు ఉద్యమాన్ని కొసాగిస్తామని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే..

బీఆర్‌ఎస్ పార్టీ ఇచ్చిన స్పష్టత లేని హామీలతో ఆత్మకూర్ అన్ని విధాలుగా నష్టపోయిందని, మరో మూడు నెలలులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వెంటనే ఆత్మకూర్‌ను డివిజన్‌గా ప్రకటించి తీరుతామని మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి కుమారుడు కార్తీక్‌రెడ్డి, జిల్లా నాయకుడు గంగాధర్‌గౌడ్ ప్రకటించారు. అన్ని పార్టీలను, ప్రజా, కుల, యువజన, సంఘాలను సంఘటితం చేసి ఆత్మకూర్‌కు జరిగిన అన్యాయంపై ఉద్యమిస్తామని స్పష్టం చేసారు. కార్యక్రమంలో డివిజన్ సాధనసమితి నాయకులు కుర్ని రవికాంత్, గడ్డం శ్రీనివాస్‌యాదవ్, ఆనంద్, ఖాజపాష, చిన్ననర్సింహ, ఎస్టీడీ శ్రీను, జావేద్, లక్ష్మణ్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణరెడ్డి, వినయ్‌రెడ్డి, బాలకృష్ణ, రాము, వెంకటేష్, అనుదీప్ పాల్గొన్నారు.

స్వీపర్ల రిలే దీక్ష విరమణ



స్వీపర్లకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేస్తున్న నాయకులు

వనపర్తి (పెబ్బేరు రూరల్): కష్ట జీవులను విస్మరిస్తే పాలకులు కాలగర్భంలో కలుస్తారని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మాసన్న హెచ్చరించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద స్వీపర్లు 100 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ముగింపు సమావేశంలో ముఖ్య అతిథులుగా జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కళావతమ్మ, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రవీందర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మాసన్న పాల్గొని వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లు జీతం పెంపు తదితర డిమాండ్ల సాధన కోసం వంద రోజులుగా రిలే దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం దారుణం అన్నారు. కార్యక్రమంలో స్వీపర్ల సంఘం అధ్యక్షురాలు శోభారాణి, కార్యదర్శి ఖాజపాషా, ఖయ్యూం, రమేష్, గోపాల్‌గౌడ్, వెంకటయ్య, నాగమ్మ, గట్టమ్మ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిరసన



పాన్‌గల్‌లో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

పాన్‌గల్: ప్రభుత్వం ప్రకటించిన 5 శాతం ఐఆర్‌ను సవరించి 10 శాతానికి పెంచాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఐఆర్‌ను పెంచడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల అన్ని రకాల బిల్లులు వెంటనే ఖాతాల్లో జమచేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్, డీటీఎఫ్, బీటీఏ సంఘాల నాయకులు రాధాకృష్ణ, వెంకటేష్, నిరంజన్, మురళీ, రాముడు, విజయ్‌కుమార్, గోవింద్ నాయక్, రాఘవేంద్రస్వామి, ఎమ్మార్సీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వనపర్తి (పెబ్బేరు రూరల్): ప్రభుత్వం ప్రకటించిన మధ్యంతర భృతి జీఓ ఉత్తర్వులను వెంటనే సవరించాలని మండలంలోని రంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న బోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణాచారి, గోవర్ధన్‌రెడ్డి, రాంప్రసాద్, ఎంఎస్ విజయకుమార్, మల్లికార్జున్, వరలక్ష్మి, పర్వీన్‌సుల్తానా, నరేందర్‌గౌడ్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినులు



స్కిట్ ప్రోగ్రామ్‌లో గెలుపొందిన విద్యార్థినులు

వనపర్తి టౌన్: విద్యార్థులకు ఓటింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో కలెక్టర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్‌లో నిర్వహించిన 'స్కిట్' ప్రోగ్రామ్‌లో మొదటి బహుమతి సాధించిన మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులను మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అభినందించారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో సైతం విజయం సాధించాలని విద్యార్థినులకు సూచించారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ సురేష్, అధ్యాపక బృందం విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రామేశ్వర్‌రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్‌ప్రసాద్, లెక్చరర్లు శ్రీనివాసులు, దామోదర్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

'న్యాయం జరిగే వరకు దీక్ష చేస్తాం'



దీక్ష చేస్తున్న సైదమ్మ

వనపర్తి (పెబ్బేరు రూరల్): తనపై దాడి చేసిన నిందితులపై కేసు నమోదు చేసి, తన ట్రాక్టర్‌ను అప్పజెప్పాలని శ్రీరంగాపురం మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన దళిత మహిళ సైదమ్మ మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2019లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై ట్రాక్టర్ కొనుగోలు చేశామన్నారు. కంతులు కట్టడంలో ఇబ్బందులు రావడంతో అదే గ్రామానికి చెందిన ఆనంద్‌కు ఒక ఏడాదికి కిరాయికి ఇచ్చామని తెలిపారు. ఆర్వాత తన ట్రాక్టర్ తనకు ఇవ్వమని అడిగితే ట్రాక్టర్ అమ్మినామని బెదిరిస్తున్నారని వాపోయారు. అధికారులు చుట్టూ తిరిగిన న్యాయం జరగకపోడంతో మంగళవారం నుంచి నిరాహార దీక్షను చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో గోవిందు,ఎర్ర మోహనకృష్ణ, లక్ష్మయ్య, వెంకటయ్య, గంధం నాగరాజు, శాంతన్న, నర్సమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పాన్‌గల్: మండల కేంద్రానికి చెందిన ఆది బుచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని ఎంపీటీసీ హైమావతి మాజీ మంత్రి దృష్టికి తీసుకవెళ్లారు. దీంతో మాజీ మంత్రి పంపిన రూ. 5 వేల ఆర్థికసాయాన్ని ఎంపీటీసీ మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆది సంజీవ, ఆది రాజేందర్, కుర్మయ్య, ఆది స్వామి, సురేష్, కిరణ్‌కుమార్, ఎల్లమ్మ, సంగీత, భగవంతు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి (వీపనగండ్ల): మండల కేంద్రంలోని అంగన్‌వాడీ టీచర్ మహేశ్వరి భర్త కొట్ర భీమేశ్వర్ అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు రూ.11,700 ను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అదే విధంగా గ్రామంలో ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ రెండు కిడ్నీలు పాడవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కొట్టం రవికి 2003 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు రూ.30 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కల్వరాల గ్రామంలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన సంగనమోని రాములుకు కాంగ్రెస్ నాయకుడు చింతలపల్లి జగదీశ్వర్‌రావు పంపించిన రూ.5 వేల ఆర్థికసాయాన్ని జగదీశ్వర్‌రావు అనుచరులు మృతుడి భార్యకు అందజేశారు.

మరోసారి సమ్మె తప్పదు

పాన్‌గల్: పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సమ్మె సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికుల సంఘం మండల స్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పంచాయతీ కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం 34 రోజుల పాటు సమ్మె చేసిన కాలంలో 17 డిమాండ్ల నుంచి కేవలం మూడు డిమాండ్లను మాత్రమే పరిష్కారిస్తామని చెప్పి మిగితా డిమాండ్లను విస్మరించారని వాపోయారు. ఆయా డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే రెండో సారి కార్మికులు సమ్మె చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాము, కార్మికుల సంఘం నాయకులు సుగ్రీవుడు, యాదగిరి, కిషన్ నాయక్, తిరుపతయ్య, రాజు, రంగస్వామి, సురేష్, వెంకటేష్, కృష్ణమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



వనపర్తి టౌన్: రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీని ప్రకటించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి తిరుపతి , కృష్ణ, మున్నూరు రవీందర్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నారాయణ, మాధవరెడ్డి, రామన్‌గౌడ్, అరవింద్, వెంకటస్వామి, వెంకటేశ్వర్‌రెడ్డి, సుమిత్రమ్మ, వెంకటేష్, గోవింద్, బచ్చు రాము తదితరులు పాల్గొన్నారు.

నేడు రిజర్వాయర్ నిర్మాణానికి భూమిపూజ

పాన్‌గల్: మండలంలోని కిష్టాపూర్ సమీపంలో గుట్టల మధ్య రూ.70 కోట్లతో నిర్మించనున్న రామన్నగట్టు రిజర్వాయర్ నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాముయాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భూమిపూజ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ రిజర్వాయర్ నిర్మాణంతో పాన్‌గల్ మండలంతో పాటు వనపర్తి మండలంలోని పలు గ్రామాలకు సాగునీరు అందుతుందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి మండల, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మహిళలపై యువకుడి వేధింపులు

ఆత్మకూర్: మహిళలను నిత్యం వేధింపులకు గురి చేస్తున్న ఓ ప్రబుద్ధుడి నిర్వాకంపై విసుగెత్తిన గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన ఆత్మకూర్ మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని మూలమల్ల గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అనిల్ అనే యువకుడు కొన్ని నెలలుగా గ్రామ శివారులో బహిర్భూమికి వెళ్తున్న మహిళలను చెట్ల చాటు నుంచి చూడడం, వేధింపులకు గురి చేస్తుండడంతో మహిళలు విసుగెత్తి పోయారు. చివరకు సైకో ఆగడాలను భరించలేక మంగళవారం గ్రామస్తులకు విషయం తెలుపడంతో ముల్లపొదల చాటునున్న యువకుడిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. అనంతరం అనిల్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, మహిళల కు రక్షణ కల్పించాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చే శారు. ఈ ఘటనపై విచారణ చేపట్టి తదుపరి చర్య లు తీసుకుంటామని ఎస్ఐ నరేందర్ తెలిపారు.

సదరం క్యాంపును వినియోగించుకోండి

వనపర్తి (వీపనగండ్ల): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అంగవైకల్యం ఉన్నవారు బుధవారం 4 గంటలకు మీసేవా కేంద్రాలకు వెళ్లి సదరం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ కతలప్ప కోరారు. జిల్లా వైద్యాధికారుల ఆదేశానుసారం ఈ సదరం సర్టిఫికెట్ల దరఖాస్తు కొనసాగుతుందని, ప్రతి నెల సదరం క్యాంపుల కోసం మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

అమరచింత: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేశామని ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని చిన్నచింతకుంట మండలం మద్దూర్ గ్రామానికి చెందిన వ్యక్తులు అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు అమరచింత శివారులో ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. సంబంధిత డ్రైవర్లపై కేసులు నమోదు చేసిశామని ట్రాక్టర్లను సీజ్ చేశామన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

బీడీ కార్మికులందరికీ జీవన భృతి ఇవ్వాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న బీడీ కార్మిక సంఘం నాయకులు

అమరచింత: బీడీ తయారీపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ప్రతి కార్మికుడికి జీవనభృతి ద్వారా పెన్షన్ ఇవ్వాలని తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సామేలు, అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలంటూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీడీ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం బీడీ కార్మికులందరికీ జీవన భృతి ఇస్తామని చెప్పి కొంత మందికే ఇచ్చి చేతులు దులుపుకోవడం ఎంత వరకు సమంజసం అన్నారు. ప్రభుత్వం ఏర్పడి పదేళ్లు కావస్తున్నా వందలాది మంది బీడీ కార్మికులు జీవన భృతి రావడం లేదని కార్యలయాల చుట్టు తిరుగుతున్న సమస్యను పరిష్కరించే వారే కరువయ్యారన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ చాంద్‌పాషాకు అందించారు. కార్యక్రమంలో రాజు, వరప్రసాద్, వెంకట్ రెడ్డి, సుమిత్రమ్మ, నీలమ్మ,సువార్తమ్మ, గౌసియా, మార్తమ్మ, ఇంద్రజ, సలోమి, యశోద పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ విడుదల



వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

కొత్తకోట: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 7న అలంపూర్ నుంచి చేపడుతున్న పాదయాత్రకు సంబంధించిన 'విశ్వరూప మహా పాదయాత్ర' వాల్ పోస్టర్‌ను మంగళవారం కొత్తకోటలో దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీలకు చెందిన దళిత నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చివరి పార్లమెంట్ సమావేశాల్లోనైనా బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గట్టయ్య, ప్రశాంత్, బోయేజ్, భరత్‌భూషణ్, అయ్యన్న, లోసన్న, మొగులన్న, సుభాష్, వెంకటేష్, ప్రసాద్, దేవదానం, అశోక్, పౌల్, ఎస్.ప్రసాద్, జగదీశ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు

ఆత్మకూర్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతినిత్యం నాణ్యమైన భోజనం అందిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఐఎఫ్‌టీయూ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ అన్నారు. మంగళవారం ఆత్మకూర్‌లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అమరచింత, ఆత్మకూర్ మండలాల మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన తెలిపి తహసీల్దార్ రాజుకు వినతి పత్రం అందజేశారు. నాలుగు నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో కార్మికులు అప్పులపాలు అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెంచిన జీతాలు ఇవ్వడంతో పాటు పెండింగ్‌లో ఉన్న వేతనాలు, గుడ్లకు సంబంధించిన బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోవిందమ్మ, దేవమ్మ, భారతమ్మ, సుజాత, రాజమ్మ, హేమలత, బాలీశ్వరమ్మ, నిర్మలమ్మ, మణెమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

పాన్‌గల్: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ముందుకు రావాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాము డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చేస్తున్న సమ్మె మంగళవారానికి 23వ రోజుకు చేరుకుంది. సమ్మెకు మద్దతు ప్రకటించి ఆయన మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అన్నారు. సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తారన్నారు. కార్యక్రమంలో అలివేలు, సరళదేవి పాల్గొన్నారు.

ఎన్నాళ్లీ వెట్టి చాకిరీ?



గోపాల్‌పేట: మండల కేంద్రంలో మంగళవారం తొమ్మిదో రోజు ఆశావర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ బస్టాండు సమీపంలో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కొనేళ్లగా తమతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని వాపోయారు. కానీ ఇప్పటికీ తమ ఉద్యోగాలకు భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

గిట్టుబాటు ధర కల్పించే వరకు పోరాటం



అమరచింతలో రాస్తారోకో చేస్తున్న ఎస్‌కేఎం సంఘం నాయకులు

అమరచింత: పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించే వరకు పోరాటం ఆగదని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు వెంకటేష్, రాజన్న, అజయ్ తెలిపారు. ఎస్‌కేఎస్ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో బ్లాక్ డే నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని సంవత్సరం పైగా ఢిల్లీ చుట్టూ రైతులు ఆందోళన చేసినా ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ఆందోళనకు తలొగ్గి రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లులను ఉపసంహరించాలని రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలన్నారు. కార్యక్రమంలో కావలి అంజి, మోహన్, శంకర్, విష్ణు, కార్తీక్, తిరుమలి శీను తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: బీజేపీ ప్రభుత్వం రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలని రైతు సంఘాల నాయకులు రాబర్ట్, రాజు, అజయ్, ప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలో వారు మాట్లాడుతూ రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలని ఏడాది పాటు రైతులు ఉద్యమించిన విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యమం నేపథ్యంలో ఏడు వందల మంది రైతులు చనిపోయారని, రైతులపై బీజేపీ ప్రజాప్రతినిధులు గుండాల్లా వాహనాలతో తొక్కరించారని, అక్రమ కేసులను బనాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతు నల్ల చట్టాలను రద్దుచేస్తున్నట్లు పార్లమెంట్‌లో తీర్మానం చేస్తున్న సందర్భంగా రైతులపై పెట్టిన కేసులను ఎత్తివుయాలని, ఉద్యమంలో మరణించిన రైతు కుటుంబాలకు రూ.25లక్షలు పరిహారం, పంటలకు మద్దతు ధర, రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.